కాలనీలకు అందం ముఖ ద్వారాలే: ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

మన్సూరాబాద్, ఆగస్టు 6(ఆంధ్రజ్యోతి): కాలనీల ముఖ చిత్రానికి అందం ముఖ ద్వారాలేనని ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి పేర్కొన్నారు. మన్సూరాబాద్ డివిజన్ చంద్రపురికాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన కాలనీ ముఖద్వారాన్ని బుధవారం ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, స్థానిక కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డిలు ముఖ్యఅతిథులుగా విచ్చేసి కాలనీ అసోసియేషన్ సభ్యులతో కలిసి వేర్వేరుగా ప్రారంభించి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్‌రెడ్డి, బీఆర్ఎస్, బీజేపీ డివిజన్ అధ్యక్షులు జక్కిడి మల్లారెడ్డి, మునగాల హరీష్‌రెడ్డి, బీఆర్ఎస్, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.



అమ్మవారి విగ్రహావిష్కరణలో ఎమ్మెల్యే సబితారెడ్డి

ఘనంగా పోచమ్మ విగ్రహావిష్కరణ

సరూర్‌నగర్, ఆగస్టు 6(ఆంధ్రజ్యోతి): బడంగ్‌పేట్ కార్పొరేషన్ 28వ డివిజన్‌లోని వసంత్‌విహార్ కాలనీలో నూతనంగా నిర్మించిన పోచమ్మ ఆలయంలో బుధవారం అమ్మవారి విగ్రహావిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే పి.సబితారెడ్డి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో కౌన్సిల్ బీఆర్ఎస్ మాజీ ఫ్లోర్ లీడర్ సూర్ణగంటి అర్జున్, బీఆర్ఎస్ బడంగ్‌పేట్ శాఖ అధ్యక్షుడు రామిడి రాంరెడ్డి, నాయకులు, కాలనీ ప్రతినిధులు, ఆలయ కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

కాలనీ సమస్యలు పరిష్కరించండి

హయత్‌నగర్, ఆగస్టు 6 (ఆంధ్రజ్యోతి): హయత్‌నగర్ డివిజన్‌లోని శంకర్‌నగర్ కాలనీవాసులు బుధవారం స్థానిక కార్పొరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డిని కలిసి సమస్యలపై వినతిపత్రం సమర్పించారు. కాలనీలో సీసీ రోడ్లతో పాటు మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ శంకర్‌నగర్ కాలనీ సమస్యలను జీహెచ్ఎంసీ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకుపోయి పరిష్కరిస్తానని కాలనీవాసులకు హామీ ఇచ్చారు. త్వరలో పనులకు ఎస్టిమేషన్ వేయించి అధికారులకు పంపిస్తామన్నారు. కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు రాజ్‌కుమార్, జనార్దన్, అంజయ్య పాల్గొన్నారు.

శిక్షణ కేంద్రంతో విద్య, ఉపాధి అవకాశాలు

హయత్‌నగర్, ఆగస్టు 6(ఆంధ్రజ్యోతి): వికలాంగుల సాధికారత కోసం హయత్‌నగర్‌లో ఏర్పాటు చేసిన ట్రెయిన్ ట్రస్టు శిక్షణ కేంద్రాన్ని బుధవారం స్థానిక కార్పొరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డి, గడ్డిఅన్నారం కార్పొరేటర్ బద్దం ప్రేమ్ మహేశ్వర్‌రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ వికలాంగులకు ఆర్థిక చేయూతనిచ్చేందుకు స్థానికంగా ఉపాధి ఆధారిత శిక్షణ కేంద్రం ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందన్నారు. దీని వల్ల వికలాంగులకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. ఉపాధితో పాటుగా విద్య, ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఫౌండర్ శ్రీనివాస్, నరసింహ, దీక్ష, అఖిల్, శిరీష, ఉపేందర్, రాజశేఖర్, పవన్, సుమిత పాల్గొన్నారు.

ప్రణాళికాబద్ధంగా కాలనీల అభివృద్ధి

చంపాపేట, ఆగస్టు 6(ఆంధ్రజ్యోతి): కాలనీలు, బస్తీలను ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేస్తున్నట్లు కార్పొరేటర్ వంగా మధుసూదన్‌రెడ్డి అన్నారు. చంపాపేట డివిజన్ రాజిరెడ్డినగర్ కాలనీలో జీహెచ్ఎంసీ నిధులు రూ.40లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను బుధవారం కాలనీ ప్రతినిధులతో కలిసి కార్పొరేటర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి కాలనీ, బస్తీలో సీసీ రోడ్డు, యూజీడీ నిర్మాణాలు చేపట్టినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో బీజేపీ డివిజన్ అధ్యక్షుడు పోరెడ్డి రవీందర్‌రెడ్డి, జీహెచ్ఎంసీ వర్క్ఇన్‌స్పెక్టర్ రాజు, కాలనీ అధ్యక్షుడు క్రాంతికుమార్, కార్యదర్శి బాల్‌రెడ్డి పాల్గొన్నారు.

బీసీ కమర్షియల్ కాంప్లెక్స్ నిర్మించాలి: శ్రీవాణి

ఎల్బీనగర్, ఆగస్టు 6 (ఆంధ్రజ్యోతి): కొత్తపేట చౌరస్తాలోని రంగారెడ్డి జిల్లా కోర్టుల పాత కాంప్లెక్స్ స్థలంలో బీసీ కమర్షియల్ కాంప్లెక్స్ నిర్మించాలని కార్పొరేటర్ ఆకుల శ్రీవాణిఅంజన్ డిమాండ్ చేశారు. బుధవారం బీసీ సంఘాల ఐక్యవేదిక ప్రతినిధులతో కలిసి సరూర్‌నగర్ తహసీల్దార్ వేణుగోపాల్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ హుడా కాంప్లెక్స్‌లోని పాత కోర్టు కాంప్లెక్స్ స్థలాన్ని హెచ్ఎండీఏ నుంచి ప్రభుత్వం స్వాధీనం చేసుకుని అక్కడ బీసీల కోసం కమర్షియల్ కాంప్లెక్స్‌గా అభివృద్ధి చేయాలని కోరారు. కార్యక్రమంలో ఆయా కుల సంఘాల ప్రతినిధులు శ్రీధర్‌గౌడ్, జైన్‌బాబు, మల్కాజిగిరి కుమార్, పున్న భాస్కర్, నందకుమార్, కబీర్‌దాస్ పాల్గొన్నారు.

సలీంనగర్ పార్కులో వన మహోత్సవం

చాదర్‌ఘాట్, ఆగస్టు 6(ఆంధ్రజ్యోతి): 'అమ్మ పేరుతో ఒక చెట్టు' నినాదాన్ని స్ఫూర్తిగా తీసుకుని ప్రతి ఒక్కరూ ఒక చెట్టు నాటి పర్యావరణ పరిరక్షణకు పాటు పడాలని మూసారాంబాగ్ కార్పొరేటర్ బొక్క భాగ్యలక్ష్మీరెడ్డి విజ్ఞప్తి చేశారు. బుధవారం సలీంనగర్-1 కాలనీ పార్కులో జీహెచ్ఎంసీ యూబీడీ నిర్వహించిన కార్యక్రమంలో కార్పొరేటర్ కాలనీవాసులతో కలిసి వన మహోత్సవం సందర్భంగా 100 మొక్కలు నాటారు. కార్యక్రమంలో బీజేపీ భాగ్యనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శులు నందడి సురేందర్‌రెడ్డి, తుమ్మలపల్లి రమేష్‌రెడ్డి, జీహెచ్ఎంసీ హార్టికల్చర్ మేనేజర్ కిరణ్, సూపర్‌వైజర్ కృష్ణ, కాలనీవాసులు పాల్గొన్నారు.

కాలనీల ముంపు సమస్యను పరిష్కరిస్తా: లచ్చిరెడ్డి

వనస్థలిపురం, ఆగస్టు 6(ఆంధ్రజ్యోతి): కాలనీల ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారం చేపడతామని బీఎన్‌రెడ్డినగర్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి అన్నారు. బీఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని పలు కాలనీల్లో కొంతకాలంగా వర్షపునీరుతో పాటు మురుగునీరు చేరి దుర్గంధం వెదజల్లుతుందని, దోమల బెడద ఎక్కువైందని తమ సమస్యల పరిష్కారానికి కృషిచేయాలని కాలనీవాసులు కార్పొరేటర్‌కు విజ్ఞప్తి చేశారు. కాలనీవాసుల విజ్ఞప్తి మేరకు బుధవారం కార్పొరేటర్ కాలనీవాసులతో ఎఫ్ఆర్ఓ శ్రీనివాస్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి కాలనీవాసులు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎఫ్ఆర్ఓ కసనానాయక్, జలమండలి డీజీఎం రాజ్‌గోపాల్, మేనేజర్ సిరివెన్నల, ఏఈ గోపాలకృష్ణ, కాలనీవాసులు పాల్గొన్నారు.

విజయపురికాలనీ ఫేజ్-1 సీనియర్ సిటిజన్స్ కమిటీ

వనస్థలిపురం, ఆగస్టు 6(ఆంధ్రజ్యోతి): బీఎన్‌రెడ్డినగర్ డివిజన్ విజయపురికాలనీ ఫేజ్-1 సీనియర్ సిటిజన్స్ సంక్షేమ సంఘం నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నికైంది. నూతన అధ్యక్షుడిగా ఎం.బీ.కే సుబ్రహ్మణ్యం, ప్రధాన కార్యదర్శిగా ఎస్.మాణిక్యప్రభు, ఉపాధ్యక్షుడిగా బీవి ప్రసాదరావు, సంయుక్త కార్యదర్శులుగా ఏ.వి ప్రసాదరావు, టి.రమేష్‌బాబు, కోశాధికారిగా జీ.వి రమణయ్య, సలహాదారులుగా ఎం.ఎ బేగ్, ఏ.వీ.ఎస్.ఎస్ విజయసారధి, నరేష్ ఇమాందర్, సభ్యులుగా వెంకటేశ్వర్లు, సత్తయ్య, లక్ష్మణరావు, వెంకటనారాయణ, నాగేశ్వర్ ఎన్నికయ్యారు.

బిల్‌కలెక్టర్ ఆరోపణలు అసత్యం: ఉద్యోగులు, సిబ్బంది

ఎల్బీనగర్, ఆగస్టు 6(ఆంధ్రజ్యోతి): కొన్ని రోజులుగా సరూర్‌నగర్ సర్కిల్ బిల్ కలెక్టర్ వి. శ్రీశైలం సరూర్‌నగర్ సర్కిల్ అధికారులు, ఉద్యోగులపై చేస్తున్న ఆరోపణలు అసత్యమని జీహెచ్ఎంసీ ఎల్బీనగర్ జోన్ పరిధిలోని అన్ని సర్కిళ్లలో పనిచేస్తున్న ఉద్యోగులు, రెవెన్యూ అసోసియేషన్ ప్రతినిధులు స్పష్టం చేశారు. బుధవారం ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ కార్యాలయంలో జాయింట్ కమిషనర్ కృష్ణకుమారిని కలిసి విషయాన్ని వివరిస్తు ఒక వినతిపత్రం సమర్పించారు. బిల్ కలెక్టర్ శ్రీశైలం సరూర్‌నగర్ సర్కిల్ ఉపకమిషనర్ సుజాత, ఏఎంసీ శ్రీనివాస్, టీఐ ఆనంద్‌కుమార్‌లపై ఆరోపణలు చేస్తు కమిషనర్‌కు ఫిర్యాదు చేయడాన్ని వారు తప్పు పట్టారు. కార్యక్రమంలో జీహెచ్ఎంసీ రెవిన్యూ అసోసియేషన్ అధ్యక్షుడు మంద రవి, వర్కింగ్ ప్రెసిడెంట్ దేవేందర్, ఎల్బీనగర్ జోన్ ఏఎంసీలు బాబారావు, యాదగిరి, నర్సింగ్‌రావు, ఎల్బీనగర్ జోన్ టాక్స్ ఇన్‌స్పెక్టర్లు శంకర్, కిషోర్, ఇమ్మాన్యుయేల్, రాజేష్, శివకుమార్ పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి అథ్లెటిక్ పోటీలకు విద్యార్థుల ఎంపిక

అబ్దుల్లాపూర్‌మెట్ : రాష్ట్రస్థాయి అథ్లెటిక్ పోటీలకు మండలంలోని బాటసింగారం ప్రభుత్వ పాఠశాలకు చెందిన విద్యార్థులు ఎంపికయ్యారని స్కూల్ హెచ్ఎం మల్యాల యాదగిరి తెలిపారు. 60మీటర్ల పరుగు పందెం అండర్-12 బాలుర విభాగంలో కోడిశెల విలాస్, బాలికల విభాగంలో గాండ్ల ఈశ్వరీ ఈనెల 7న జనగాంలోని ఇండోర్ స్టేడియంలో జరుగనున్న రాష్ట్రస్థాయి పోటీల్లో వారు పాల్గొననున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం హెచ్ఎంతో పాటు వాణిశ్రీ విద్యార్థులకు స్పోర్ట్స్ యూనిఫాంలను అందజేసి అభినందించారు.



ఎల్బీనగర్‌లో ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహానికి పూలమాల వేసి నినాదాలు చేస్తున్న ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి



బాలాపూర్ చౌరస్తాలో జయశంకర్‌కు నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నేతలు



ఆచార్య జయశంకర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కమిషనర్ రవీందర్‌రెడ్డి తదితరులు

రాష్ట్ర సాధనలో జయశంకర్ పాత్ర కీలకం

ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి

మన్సూరాబాద్, ఆగస్టు 6(ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్ర సాధనోద్యమ భావజాలాన్ని వ్యాప్తి చేసిన మహనీయకుడు ఆచార్య జయశంకర్ అని, రాష్ట్ర సాధనలో ఆయన పాత్ర ఎంతో కీలకమని ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి పేర్కొన్నారు. జయశంకర్ జయంతిని పురస్కరించుకుని బుధవారం ఎల్బీనగర్‌లోని మహనీయుల విగ్రహాల వద్ద ప్రొ.జయశంకర్ విగ్రహానికి ఎమ్మెల్యే పూలమాలలు వేసి నివాళులర్పించారు.

మన్సూరాబాద్ సహారా రోడ్డులో..

మన్సూరాబాద్ డివిజన్ సహారా స్టేట్స్ రెండో గేటు సమీపంలోని జయశంకర్ విగ్రహం వద్ద బీఆర్ఎస్ ఆధ్వర్యంలో జయశంకర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు జక్కిడి మల్లారెడ్డి జయశంకర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

సుంకోజు కృష్ణమాచారి ఆధ్వర్యంలో..

గడ్డిఅన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ సుంకోజు కృష్ణమాచారి ఆధ్వర్యంలో ఎల్బీనగర్‌లోని మహనీయుల విగ్రహాల వద్ద జయశంకర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వీరమళ్ల రాంనర్సింహగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

సహారారోడ్డులో..

జయశంకర్ జయంతిని పురస్కరించుకుని ఎల్బీనగర్‌లోని మహనీయుల విగ్రహాల వద్ద, మన్సూరాబాద్ సహారారోడ్డు వద్ద గల ప్రొ.జయశంకర్ విగ్రహాలకు మాజీ కార్పొరేటర్ ముద్దగౌని లక్ష్మీప్రసన్న రామ్మోహన్‌గౌడ్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. అదేవిధంగా పలు సంఘాలు, రాజకీయ పార్టీల నాయకులు జయశంకర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. విశ్వకర్మ సంఘం, పూలే యువజన సంఘాల ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఆయా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

హస్తినాపురం చౌరస్తాలో..

చంపాపేట: హస్తినాపురం చౌరస్తాలో కార్పొరేట్ విద్యా నియంత్రణ జేఏసీ చైర్మన్ చెన్నోజు శ్రీనివాసులు ఆధ్వర్యంలో జయశంకర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. జయశంకర్ సార్ చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

అబ్దుల్లాపూర్‌మెట్ : పెద్దఅంబర్‌పేట్ మున్సిపాలిటీ కార్యాలయంలో జయశంకర్ జయంతి వేడుకలను నిర్వహించారు. జయశంకర్ చిత్రపటానికి కమిషనర్ రవీందర్‌రెడ్డి స్టాఫ్‌తో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రత్యేక తెలంగాణ సాధనలో ఆయన పాత్ర మరువలేనిదని కమిషనర్ అన్నారు. కార్యక్రమంలో మేనేజర్ కిరణ్‌కుమార్, టీపీవో మధు, ఏఈ శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.

బాలాపూర్ చౌరస్తాలో..

సరూర్‌నగర్ : మీర్‌పేట్ కార్పొరేషన్‌లోని బాలాపూర్ చౌరస్తాలో బీఆర్ఎస్ మహిళా విభాగం అధ్యక్షురాలు సునీత ఆధ్వర్యంలో జయశంకర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మీర్‌పేట్ అధ్యక్షుడు కామేశ్‌రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ భూపేశ్‌గౌడ్, మాజీ కార్పొరేటర్లు లావణ్యబీరప్ప, అనిల్‌కుమార్‌యాదవ్, ధనలక్ష్మీరాజ్‌కుమార్ పాల్గొన్నారు.

తెలంగాణ ఉద్యమకారులకు ఇంటి స్థలాలు ఇప్పించండి

● **కలెక్టర్‌కు ఉద్యమకారుల ఫోరం వినతి**

అబ్దుల్లాపూర్‌మెట్, ఆగస్టు 6(ఆంధ్రజ్యోతి): తెలంగాణ మలిదశ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులకు ఇళ్ల స్థలాలను కేటాయించాలని ఉద్యమకారులు డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డికి వినతిపత్రం అందజేశారు. ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన 250 గజాల ఇంటి స్థలం హామీ అమలుకు కృషి చేయాలని కలెక్టర్‌ను కోరారు. అదేవిధంగా ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి రూ. 25వేల పెన్షన్‌ను అందించాలన్నారు. ఉద్యమకారుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఎన్నికల ముందు ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు జెనిగే విష్ణువర్ధన్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ కారింగుల నరేందర్‌గౌడ్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కొంతం యాదిరెడ్డి, బోసుపల్లి వీరేశం, జంగయ్య, శ్యామల, జోర్క రాముముదిరాజ్, బాబులాల్ పాల్గొన్నారు.



కలెక్టర్ నారాయణరెడ్డికి వినతిపత్రం ఇస్తున్న ఉద్యమకారుల ఫోరం నేతలు

చిన్నారులు లక్ష్యాలు సాధించాలి

కొత్తపేట, ఆగస్టు 6(ఆంధ్రజ్యోతి): చిన్నారులు చక్కగా చదువుకుని లక్ష్యాలు సాధించాలని బ్యాంక్ ఆఫ్ బరోడా(బీఓబీ) ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పీవీ శైలేంద్ర, యాబిడ్స్‌శాఖ సీజీఎం కే.శవకుమార్, అధికారి నరేంద్ర సూచించారు. బీఓబీ అధికారులు బుధవారం మోహన్‌నగర్ మండల ప్రాథమిక పాఠశాలకు 4సీసీ కెమెరాలు ఉపాధ్యాయుల కోసం లాకర్ కేబినెట్లు విరాళంగా అందజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు ఆంజనేయులు, ఉపాధ్యాయులు సునీత, అరుణజ్యోతి, మోహన్‌నగర్ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ పాల్గొన్నారు.

అయోధ్య మృతి పార్టీకి తీరనిలోటు

అబ్దుల్లాపూర్‌మెట్ : సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అయోధ్య మృతి పట్ల ఆ పార్టీ నాయకులు విచారం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పెద్దఅంబర్‌పేట్ మున్సిపాలిటీ పరిధిలోని ఆర్ఎన్ఆర్‌కాలనీ ఫేజ్-3లో అయోధ్య చిత్రపటానికి సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రవీంద్రాచారి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు ముత్యాల యాదిరెడ్డి నివాళులర్పించారు.

బాలిక ఆత్మహత్య

చాదర్‌ఘాట్, ఆగస్టు 6(ఆంధ్రజ్యోతి): అనారోగ్యంతో బాధపడుతున్న బాలిక ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన చైతన్యపురి పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఏపీ విజయవాడలోని నిడమనూరు సొసైటీ బజార్ నివాసి ఎం ప్రవళిక(14) నాగోల్‌లో నివాసముంటున్న తాత ఇంట్లో ఉంటూ పదో తరగతి చదువుతుంది. ప్రవళిక కొంతకాలంగా ఊపిరితిత్తుల సమస్యతో బాధపడుతుంది. చాలా కాలంగా మందులు వాడుతున్నా ఆరోగ్యం మెరుగు పడకపోవడంతో మనస్థాపానికి గురైన బాలిక తన తాత ఇంట్లో బుధవారం సాయంత్రం ఉరేసుకొని ఆత్మహత్య చేసుకుంది. ఈ విషయాన్ని బాలిక మేనమామ మహేంద్ర గమనించి మృతురాలి తల్లి దుర్గకు విషయాన్ని వివరించాడు. ఈ మేరకు ఆమె చైతన్యపురి పోలీసులకు ఫిర్యాదు చేయగా బాలిక మృతదేహాన్ని ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. కేసును చైతన్యపురి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

ముస్లింల రిజర్వేషన్ల కోసమే కాంగ్రెస్ ధర్నా

● **బీజేపీ రంగారెడ్డి జిల్లా అర్బన్ అధ్యక్షుడు వనిపల్లి శ్రీనివాస్‌రెడ్డి**

మన్సూరాబాద్, ఆగస్టు 6(ఆంధ్రజ్యోతి): బీసీలకు రిజర్వేషన్ల ముసుగులో కాంగ్రెస్ పార్టీ ముస్లింల రిజర్వేషన్ల కోసమే ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద ధర్నాకు దిగిందని బీజేపీ రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షుడు వనిపల్లి శ్రీనివాస్‌రెడ్డి విమర్శించారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్లను ఆమోదించాలని డిమాండ్ చేస్తూ దేశ రాజధానిలో కాంగ్రెస్ పార్టీ ధర్నాకు దిగిన విషయం తెలిసిందే. ఈ ధర్నాను తప్పుబడుతూ మన్సూరాబాద్‌లోని బీజేపీ జిల్లా పార్టీ కార్యాలయంలో వనిపల్లి శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు కామారెడ్డి డిక్లరేషన్‌లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిందని, ఇప్పుడు అందులో 10 శాతం ముస్లింకు కేటాయించేలా కుట్ర పన్నుతుందన్నారు. సమావేశంలో రాష్ట్ర కార్యవర్గసభ్యులు బండారి భాస్కర్, కొప్పర శ్యామల, బొల్లం యశ్పాల్‌గౌడ్, బీజేపీ మన్సూరాబాద్ అధ్యక్షుడు మునగాల హరీష్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

వాహనాల చోరీలకు పాల్పడుతున్న ఇద్దరి అరెస్ట్

● **పరారీలో ఒకరు, ఐదు బైక్‌లు స్వాధీనం**

సైదాబాద్, ఆగస్టు 6(ఆంధ్రజ్యోతి): వాహనాల చోరీలకు పాల్పడుతూ తప్పించుకుని తిరుగుతున్న ఇద్దరిని సైదాబాద్ పోలీసులు అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి ఐదు బైకులు స్వాధీనం చేసుకున్నారు. ముఠాలోని మరొకరు పరారీలో ఉన్నట్లు డీఐ ఆనంద్‌కుమార్ తెలిపారు. సరస్వతీనగర్‌కు చెందిన అరుణ్‌సింగ్ మేఘవత్ జూలై 25న రాత్రి 9 గంటల సమయంలో శివగంగా బార్ వద్ద బైక్ పార్కు చేసి లోనికి వెళ్లాడు, తిరిగి వచ్చి చూడగా కనిపించకపోవడంతో సైదాబాద్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. బైక్ చోరీకి పాల్పడ్డ సింగరేణి కాలనీకి చెందిన క్యాటరింగ్ సర్వీస్ బాయ్ కొంగారి నరేష్(22), సైదాబాద్ చింతల్ బస్తీకి చెందిన నందగిరి శివానంద్(20)లను అరెస్ట్ చేసి ఐదు బైక్‌లను స్వాధీనం చేసుకున్నారు. గతంలో వీరిపై భువనగిరి, సరూర్‌నగర్ పీఎస్‌లో బైక్ చోరీ కేసులు నమోదై ఉన్నాయి. ముఠాలోని మరో వ్యక్తి శశికాంత్ పరారీలో ఉన్నట్లు డీఐ తెలిపారు.



స్వాధీనం చేసుకున్న వాహనాలతో ఏసీపీ సోము వెంకట్‌రెడ్డి, ఇన్‌స్పెక్టర్లు చంద్రమోహన్, ఆనంద్

ప్లాస్టిక్ నిషేధంపై స్పెషల్ డ్రైవ్

● **పెద్దఅంబర్‌పేట్‌లోని దుఖానాల్లో తనిఖీలు, జరిమానాలు**

అబ్దుల్లాపూర్‌మెట్, ఆగస్టు 6(ఆంధ్రజ్యోతి): ప్లాస్టిక్ నిషేధంపై పెద్దఅంబర్‌పేట్ మున్సిపాలిటీ అధికారులు బుధవారం స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్దఅంబర్‌పేట్‌లోని పలు దుఖానాల్లో తనిఖీలు చేశారు. 125 మైక్రాన్స్ కంటే తక్కువ మందం ఉన్న ప్లాస్టిక్ కవర్లు వాడుతున్న దుఖానాలకు జరిమానాలు విధించారు. ప్లాస్టిక్ కవర్లతో పాటు ప్లాస్టిక్ గ్లాసులను మున్సిపల్ సిబ్బంది స్వాధీనం చేసుకున్నారు. ప్రతి దుఖానదారుడు తప్పని సరిగా ట్రేడ్ లైసెన్స్ తీసుకోవాలని సూచించారు. లైసెన్స్ తీసుకోని పక్షంలో చట్ట ప్రకారం జరిమానాతో పాటు సీజ్ చేస్తామని మేనేజర్ కిరణ్‌కుమార్ హెచ్చరించారు. ప్లాస్టిక్ వాడుతున్న పలు దుఖానాల వద్ద నుంచి మొత్తం రూ.15వేల జరిమానా వసూలు చేసినట్లు మేనేజర్ తెలిపారు. నిబంధనలు అతిక్రమించి ప్లాస్టిక్ వినియోగిస్తే ఇదే తరహా చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో రెవెన్యూ, శానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు.



షాపులో వినియోగిస్తున్న ప్లాస్టిక్ కవర్స్‌తో పాటు గ్లాసులను స్వాధీనం చేసుకుంటున్న మేనేజర్ కిరణ్‌కుమార్, సిబ్బంది

బ్రీఫ్ కేసులో గంజాయి తరలింపు

● **సికింద్రాబాద్ వెస్ట్ మెట్రోస్టేషన్ వద్ద స్మగ్లర్ పట్టివేత**

● **14 కేజీల సరుకు స్వాధీనం**

హైదరాబాద్ సిటీ, ఆగస్టు 6(ఆంధ్రజ్యోతి): బ్రీఫ్ కేసులో గంజాయి పార్శిల్స్ పెట్టి దుస్తులు కప్పి తీసుకొచ్చి విక్రయిస్తున్న స్మగ్లర్ కటకటాలపాలయ్యాడు. నిందితుడిని అరెస్టు చేసి 14 కేజీల గంజాయిని, బ్రీఫ్ కేసు, సెల్‌ఫోన్‌ను ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వారు తెలిపిన వివరాల ప్రకారం.. ఒడిశా రాష్ట్రం చిత్రపురికి చెందిన సునీల్ నాయక్ చదువు ఆపేసి ఒక హోటల్‌లో పనిచేస్తున్నాడు. అడ్డదారిలో డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో స్మగ్లర్‌గా మారాడు. ఒడిశాలోని ఓ సరఫరాదారుడి ద్వారా హైదరాబాద్‌లో కొంతమంది కస్టమర్స్‌తో నెట్‌వర్క్ ఏర్పాటు చేసుకున్నాడు. వారికి అవసరమైనప్పుడల్లా గంజాయిని కొని రెండు కేజీల చొప్పున ప్యాక్ చేసి బ్రీఫ్ కేసులో అమర్చుతాడు. వాటిపై దుస్తులు పెట్టి సిటీలో ఉద్యోగానికి వెళ్తున్నట్లు బయలుదేరుతాడు. సికింద్రాబాద్‌కు చేరుకొని గుట్టుగా కస్టమర్స్‌కు విక్రయించి డబ్బు తీసుకొని వెళ్లిపోతుంటాడు. బుధవారం కూడా కోణార్క్ రైలు నుంచి బ్రీఫ్ కేసుతో సికింద్రాబాద్‌లో దిగి వెస్ట్ మెట్రో స్టేషన్ వద్ద కస్టమర్స్ కోసం ఎదురు చూస్తున్నాడు. సమాచారం అందుకున్న ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సీఐ సౌజన్య బృందం రంగంలోకి దిగి అతడిని పట్టుకుంది. 14 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకుంది. దాని విలువ మార్కెట్లో రూ. 7లక్షలు ఉంటుందని పేర్కొన్నారు.



నిందితుడు సునీల్‌నాయక్‌తో ఎక్సైజ్ బృందం సభ్యులు

● **మరో కేసులో 400 గ్రాములు..**

సికింద్రాబాద్ క్లాక్ టవర్ వద్ద గంజాయి విక్రయించేందుకు ప్రయత్నిస్తున్న మరో స్మగ్లర్ జుర్రు ప్రవీణ్‌ను సైతం బృందం పట్టుకున్నారు. అతని వద్ద 400 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. నిందితుడికి సహకరించిన జాటోత్ అనిల్‌పై కూడా కేసు నమోదు చేశారు. వారిని, సరుకును సికింద్రాబాద్ ఎక్సైజ్ స్టేషన్లో అప్పగించినట్లు తెలిపారు.

నిర్భయంగా ఫిర్యాదు చేయండి : సీపీ సుధీర్‌బాబు

● **రెండు వారాల్లో 187మంది పోకిరీలను పట్టుకున్న షీటీమ్స్**

హైదరాబాద్ సిటీ, ఆగస్టు 6(ఆంధ్రజ్యోతి): మహిళలు, యువతులను వేధించే వారిని ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించమని, ఎలాంటి వేధింపుల గురించి అయినా బాధితులు నిర్భయంగా ఫిర్యాదు చేయాలని రాచకొండ సీపీ సుధీర్‌బాబు అన్నారు. నేరుగా వచ్చి ఫిర్యాదు చేయలేని వారు, వాట్సాప్ నెంబర్ 8712662111 లేదా సోషల్ మీడియా మాధ్యమాల ద్వారా ఫిర్యాదు చేయవచ్చన్నారు. రద్దీ ప్రదేశాలు, కళాశాలలు, స్కూళ్ల వద్ద పోకిరీలను పట్టుకునేందుకు మఫ్టీలో షీటీమ్స్ సిబ్బంది పనిచేస్తున్నారని తెలిపారు. గడిచిన రెండు వారాల్లో యువతులను వేధిస్తున్న 187 మంది పోకిరీలను పట్టుకున్నామని ఉమెన్ సేఫ్టీ వింగ్ డీసీపీ టి. ఉషారాణి తెలిపారు. ప్రేమ, పెళ్లి పేరుతో వేధింపులకు గురిచేసిన పలువురిపై కేసులు నమోదు చేశామని, 133 మంది ఈవ్ టీజర్లకు వారి కుటుంబ సభ్యుల సమక్షంలో కౌన్సిలింగ్ ఇచ్చామని తెలిపారు. అంతే కాకుండా జూలై 16 నుంచి 31 వరకు రాచకొండ పరిధిలో 66 అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, దాదాపు 12,110 మందికి మహిళా చట్టాలు, హక్కులు, నేరాల బారిన పడకుండా కాపాడుకోవడం వంటి అంశాలపై శిక్షణ ఇచ్చామని తెలిపారు.

భిక్షపతిచారికి ఆచార్య జయశంకర్ అవార్డు

సరూర్‌నగర్, ఆగస్టు 6(ఆంధ్రజ్యోతి): మీర్‌పేట్ కార్పొరేషన్ 27వ డివిజన్ మాజీ కార్పొరేటర్, మీర్‌పేట్ క్లస్టర్-1 బీజేపీ అధ్యక్షుడు పసునూరి భిక్షపతిచారి ఆచార్య జయశంకర్ అవార్డు అందుకున్నారు. ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా బుధవారం మీర్‌పేట్‌లోని సహస్ర కన్వెన్షన్‌లో విశ్వబ్రాహ్మణ సంఘం రంగారెడ్డి జిల్లా మహనీయుల జయంతి ఉత్సవాల కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో చారికి ఈ అవార్డును అందజేశారు. అంతకు ముందు ఆచార్య జయశంకర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. చారితో పాటు వివిధ రంగాలకు చెందిన మరో ఐదుగురికి సైతం జయశంకర్ అవార్డును అందజేశారు. ఆందోజు దయానందచారి, వేములవాడ మదన్మోహనాచారి, చొల్లేటి కృష్ణమాచారి, శ్రీనివాసచారి, బ్రహ్మచారి, కృష్ణమాచారి పాల్గొన్నారు.

మద్యం మత్తులో వాహనాలు నడపొద్దు

● **ఇన్‌స్పెక్టర్ రాచపుడి, అధికారులు**

కొత్తపేట, ఆగస్టు 6(ఆంధ్రజ్యోతి): మద్యం మత్తులో వాహనాలు నడపడం మానుకోవాలని రాచకొండ ట్రాఫిక్ ట్రెయినింగ్ ఇనిస్టిట్యూట్ (టీటీఐ) టీటీఐ అధికారులు, ఇన్‌స్పెక్టర్ రాచపుడి సూచించారు. రాచకొండ పరిధిలో పోలీసులు నిర్వహించిన డ్రంకెన్‌డ్రైవ్ వాహనాల తనిఖీల్లో మద్యం తాగి వాహనాలు నడిపి పట్టుబడిన వారిలో 51మంది మద్యంప్రియులకు 51 మంది కుటుంబ సభ్యుల సమక్షంలో బుధవారం రాచకొండ పిల్లల ట్రాఫిక్ శిక్షణ పార్కు లెక్చర్‌హాల్‌లో ఇన్‌స్పెక్టర్ రాచపుడి, ఇన్‌స్పెక్టర్ ఎస్‌పీఓ అమరవర్ధన్‌రెడ్డి కౌన్సిలింగ్ నిర్వహించారు. మద్యం మత్తులో వాహనాలు నడపితే జరిగే ప్రమాదాల ప్రభావాన్ని వారికి వివరించారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

కొత్తపేట : ప్రమాదాల నివారణకు ప్రయాణాల్లో ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ వాహనాలు నడపాలని రాచకొండ ట్రాఫిక్ ట్రెయినింగ్ ఇనిస్టిట్యూట్(టీటీఐ) ఇన్‌స్పెక్టర్ రాచపుడి సూచించారు. బుధవారం మన్సూరాబాద్ జడ్పీహెచ్ఎస్ నుంచి 35మంది విద్యార్థులు రాచకొండ పిల్లల ట్రాఫిక్ శిక్షణ పార్కును సందర్శించారు. తొలుత వారికి పార్కులో ఏర్పాటు చేసిన సూచనల సైనేజీ బోర్డులను చూపుతూ రోడ్డు ప్రమాదాలను నివారించడంలో నిబంధనల ప్రాధాన్యతను గుర్తుచేశారు.

ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన

కొత్తపేట : సురక్షిత వాహన ప్రయాణానికి ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన పెంచుకోవాలని రాచకొండ ట్రాఫిక్ ట్రెయినింగ్ ఇనిస్టిట్యూట్(టీటీఐ)ఆర్ఎస్ఐ సంతోష్‌కుమార్, ఏఎస్ఐ సోమ్‌నాథ్, సిబ్బంది రమేష్ సూచించారు. బుధవారం రాచకొండ పరిధిలోని ఉప్పల్ శ్రీశ్రీనగర్, స్వరూపనగర్‌లలో 2 ప్రైవేటు విద్యాసంస్థల్లో ఒక ప్రైవేటు జూనియర్ కళాశాలలో విద్యార్థులకు జీబ్రా క్రాసింగ్, స్టాప్‌లైన్ తదితర నిబంధనలను వివరించారు. నాచారం పరిధిలోని కూడళ్లు, బాబానగర్ ఎక్స్‌రోడ్స్, స్నేహపురి టీ జంక్షన్ హబ్సిగూడ రోడ్, స్ట్రీట్ నెం.8, రామంతాపూర్ రోడ్డులో ప్రజలకు రహదారి భద్రత, ట్రాఫిక్ నిబంధనల ప్రాధాన్యతలపై అవగాహన కల్పించారు.

గుండెపోటుతో ఆర్టీసీ కండక్టర్ మృతి

అబ్దుల్లాపూర్‌మెట్, ఆగస్టు 6(ఆంధ్రజ్యోతి): విధి నిర్వహణలో గుండెపోటుతో ఆర్టీసీ కండక్టర్ మృతిచెందిన సంఘటన అబ్దుల్లాపూర్‌మెట్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఇబ్రహీంపట్నం మండలంలోని దండుమైలారం గ్రామానికి చెందిన నిమ్మల బాల్‌రాజ్(54) హయత్‌నగర్ ఆర్టీసీ-2 డిపోలో కండక్టర్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. మంగళవారం ఉదయం ఇంటి నుంచి బయలుదేరిన ఆయన 11.50 గంటలకు హయత్‌నగర్ డిపోకి వచ్చి డ్యూటీ చార్జ్ తీసుకున్నాడు. సికింద్రాబాద్ టూ అబ్దుల్లాపూర్‌మెట్ జేఎన్ఎన్‌యూఆర్ఎం కాలనీ రూట్ లో తిరిగిన అనంతరం రాత్రి 9 గంటలకు జేఎన్ఎన్‌యూఆర్ఎం కాలనీకి చేరుకున్న బస్సు అక్కడే నైట్ ఆల్ట్ చేసింది. ఈ క్రమంలో డ్రైవర్ ఉపేందర్, కండక్టర్ బాల్‌రాజ్ కాలనీలోని 62/1 బ్లాక్‌లోని గదిలో నిద్రపోయారు. రాత్రి 11.20 గంటల సమయంలో బాల్‌రాజ్ నిద్రలేచి తనకు గుండెలో నొప్పి వస్తుందని డ్రైవర్‌కు తెలిపాడు. అతడు వెంటనే అంబులెన్స్‌కు ఫోన్ చేశాడు. 10 నిమిషాల్లో అక్కడికి చేరుకున్న అంబులెన్స్ సిబ్బంది కండక్టర్ ను పరీక్షించారు. అప్పటికే గుండెపోటుతో బాల్‌రాజ్ మృతి చెందినట్లు సిబ్బంది ప్రకటించినట్లు పోలీసులు తెలిపారు. మృతుడి భార్య రాజమణి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



మృతుడు బాల్‌రాజ్ (ఫైల్)